క్లుప్తంగా

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీపీఆర్‌ఓ సంపత్

నస్పూర్: 'మహాత్ములు ఎందరో నడియాడిన నేల ఇది' అనే పాట స్వాతంత్ర్య ఉద్యమంలో సంకెళ్ల నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు పోరాడిన ఎంతో మంది సమరయోధులను, అమరవీరులను స్మరింప జేసేలా ఉందని జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్ అన్నారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని డీపీఆర్‌ఓ కార్యాలయంలో శనివారం ఫోక్ బ్యాండ్ మ్యూజిక్ వారి ఆధ్వర్యంలో రూపొందిన పాటకు సంబంధించిన పోస్టర్లను మ్యూజిక్ సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

దండేపల్లి: మంచిర్యాల శ్రీహర్ష కాలేజీలో ఈ నెల 13న (నేడు) నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శ్రీహర్ష విద్యాసంస్థల అధినేత పల్లె భూమేష్ కోరారు. దండేపల్లి మండలం తాళ్లపేటలో శనివారం విలేకరులతో మాట్లాడారు. శ్రీహర్ష విద్యాసంస్థలతో పాటు, మెడిలైఫ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరానికి అనారోగ్య సమస్యలు ఉన్న వారు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజేందర్, రమేష్ పాల్గొన్నారు.

దండేపల్లి: పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కర్ణపేట రైతువేదిక వద్ద ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలలో తెలిపారు. కర్ణపేట, దాని సమీప గిరిజన గ్రామాల ప్రజల్లో అనారోగ్య సమస్యలతో బాధపడేవారు వైద్య శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అవసరమున్న వారికి ఉచితంగా మందులు అందించనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరాన్ని సమీప గ్రామాల గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్ట్

మంచిర్యాలరూరల్(హాజీపూర్): గ్రూపు-2 పరీక్షలు వాయిదా వేయాలని శాంతియుత ఆందోళన నిర్వహిస్తున్న అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జీ, అక్రమ అరెస్టులు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తూ శనివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. టీఎస్‌పీఎస్సీ బోర్డు వెంటనే గ్రూపు-2 విషయంలో తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చేపట్టబోయే నిరసన కార్యక్రమాలను అడ్డుకునేలా హాజీపూర్ పోలీస్‌స్టేషన్ ఎస్సై నరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాగం శ్రీకాంత్, కార్యదర్శి మిట్టపల్లి తిరుపతిలను ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

'గ్రూప్-2 అభ్యర్థుల పోరాటానికి మద్దతు'

పాతమంచిర్యాల: హైదరాబాద్‌లో గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించి, అమరవీరుల స్థూపం వద్ద మౌనదీక్షకు పూనుకున్న కోదండరాంను పోలీసులు గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీజేఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-2 అభ్యర్థులు చేస్తున్న పోరాటానికి తెలంగాణ జనసమితి మద్దతు ఉంటుందన్నారు. పోలీసులు అరెస్టు చేసిన గ్రూప్-2 అభ్యర్థులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాటా	రూ.60
పచ్చిమిర్చి	100
బోడకాకర	200
వంకాయ	50
కాకరకాయ	60
బెండకాయ	50
అలసంద	60
దొండకాయ	70
సొరకాయ	40
ఆకుగోబి	60
పూగోబి	80
క్యారెట్	80
క్యాప్సికం	80
పాలకూర	40
తోటకూర	40

- మంచిర్యాలఅగ్రికల్చర్





సందల్‌తో ఊరేగింపు నిర్వహిస్తున్న యువకులు

అట్టహాసంగా ఉర్సు ప్రారంభం

తాండూర్: మండల కేంద్రంలో ఏటా నిర్వహించే ఉర్సును శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. వలి ఉల్లాఖాన్, అబ్దుల్ జలీల్, అబ్దుల్ జబ్బార్ల ఇళ్ల నుంచి తాండూర్ ఐబీ యూత్, తాండూర్ యూత్ ఆధ్వర్యంలో సందల్ (గంధం) ఊరేగింపును ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. పురవీధుల మీదుగా ఊరేగింపు నిర్వహించారు. బ్యాండ్, డీజే చప్పుళ్ల మధ్య ఊరేగింపు కొనసాగగా యువకులు కేరింతలతో నృత్యాలు చేశారు. సందల్ ఊరేగింపులో అశ్వాల విన్యాసాలు ప్రత్యేక ఆకర్శణగా నిలిచాయి. రాత్రి 9గంటలకు సందల్ ఊరేగింపు దర్గా షరీఫ్‌కు చేరింది. ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉర్సులో భాగంగా ఇండోర్ చెందిన చాంద్‌ఖాద్రి, బెంగుళూరుకు చెందిన సీమతాజ్‌లు ఆలపించిన కవ్వాలి ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆదివారం కూడా కార్యక్రమం కొనసాగుతుంది. దర్గా వద్ద భక్తులు చాదర్లుకప్పి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఉర్సు కమిటీ సభ్యులు, భక్తులు, యువకులు పాల్గొన్నారు.

అశ్వంతో నృత్య విన్యాసం →



'సీఓఈ గురుకులం అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ తోడ్పాటు'



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సైదులు

బెల్లంపల్లి: సంక్షేమ బాలుర గురుకుల సీఓఈ విద్యాలయానికి పేరెంట్స్ కమిటీ తోడ్పాటు అందించడం శుభపరిణామమని బెల్లంపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సీఓఈ కళాశాల ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అన్నారు. సీఓఈలో శనివారం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. గురుకుల విద్యాలయాల సంస్థ అందిస్తున్న సహకారంతో, విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తున్నారన్నారు. ఎప్పటి మాదిరిగానే తల్లిదండ్రులు సీఓఈ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సమావేశంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు పూదరి నగేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఇప్ప రవి, కార్యదర్శి పెరుగు తిరుపతి, వైస్‌ప్రిన్సిపాల్ కె.రాజ్‌కుమార్, జేపీపీ కె.రాజేశ్వర్, దాసం అజిత, రాజేశం, దత్తప్రసాద్, రఫీ, కౌసర్, రాకేష్, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెండో ఏఎన్‌ఎంల పక్షాన ఆందోళనలకు సిద్ధం



చెన్నూర్: మద్దతు తెలుపుతున్న నాయకులు

జన్నారం: ఆసుపత్రుల్లో సేవలందిస్తున్న రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని, లేనిచో వారి పక్షాన ఏఐటీయూసీ, సీపీఐలు ఆందోళనలు కొనసాగిస్తాయని సీపీఐ కార్యదర్శివర్గ సభ్యుడు ఖలిందర్ అలీఖాన్ శనివారం డిమాండ్ చేశారు. రెండో ఏఎన్‌ఎంలకు ఏఐటీయూసీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోకల సరస్వతి, సీపీఐ కార్యదర్శి తిరుపతి, కన్వీనర్ విజయ్, కౌన్సిల్ సభ్యుడు కృష్ణ, మహిళ కార్యవర్గ సభ్యురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేయాలి

చెన్నూర్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు సేవలందిస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మేకల దాసు అన్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో సెకండ్ ఏఎన్‌ఎంలు చేస్తున్న వంటావార్పు నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. సీపీఐ మండల కార్యదర్శి సమ్మయ్య, సెకండ్ ఏఎన్‌ఎంలు స్వరూప, పుష్పరాణి, కళావతి, శోభారాణి, గాయత్రి, సుధ, సంపూర్ణ, తిరుపతమ్మ, ఏఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

'క్వార్టర్ కూల్చిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి'

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని మొదటిలోన్‌లో 491నంబర్ క్వార్టర్‌ను కూల్చిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎంపీ గుణ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. స్థానికంగా లేని వ్యక్తిపై యాజమాన్యం కావాలనే ఫిర్యాదు చేయించి, మరునాడు రమేష్ పేరిట ఉన్నటువంటి అద్దె బకాయి వారే చెల్లించేలా నాటకమాడారని ఆరోపించారు. పేదలకు క్వార్టర్లు పంపిణీ చేయడంలో ఎమ్మెల్యే ఎందుకు చొరవ చూపడంలేదని ప్రశ్నించారు. సింగరేణి ఖాళీ క్వార్టర్లు సింగరేణిలో తక్కువ వేతనాలకు సేవలందిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నామినల్ రెంట్‌పై ఇవ్వాలని, క్వార్టర్లను కూల్చివేసిన అసలు నిందితులను గుర్తించి, కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు, జాగిరి రాజేష్, రాజు, బొడ్డు వినోద, కాంపెల్లి లక్ష్మీ ఉన్నారు.

భూమిపూజ

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో శనివారం డీఎంఎఫ్‌టీ నిధులు రూ.50లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయినేజీ పనులకు ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వార్డు కౌన్సిలర్ నల్ల శంకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలని నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఆదివాసీ నాయకులు

వేమనపల్లి: ముల్కలపేట ఎస్టీ కాలనీకి వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న పెద్దచెరువు మత్తడి వద్ద వంతెన నిర్మించాలని ఆదివాసీ నాయకులు శనివారం డిమాండ్ చేశారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెయిన్ రోడ్డు నుంచి ఎస్టీ కాలనీ వరకు కిలోమీటర్ దూరంలో ఉన్న దారి వర్షకాలం వస్తే బురదమయంగా, వరద ప్రాణాపాయంగా మారుతుందన్నారు. గతంలో పలువురు వరదలో కొట్టుకుపోయి ప్రాణాలు విడిచారన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు ఆత్రం శ్రావణ్, ఉండాడి ఎల్లయ్య, రాజేందర్, రాజ్‌కుమార్, మల్లేష్, గణపతి, సమ్మక్క, చిన్నక్క పాల్గొన్నారు.

ఘనంగా రంగనాథం జయంతి

నస్పూర్: గ్రంథాలయ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథం జయంతిని శ్రీరాంపూర్‌లోని అయ్యప్పకు టీరం తాత్కాలిక గ్రంథాలయంలో శనివారం ఘనంగా నిర్వహిచారు. గ్రంథాలయ రీడర్స్ రంగనాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాజు, శ్రీను, అభిలాష్, శ్రావణ్, అలేఖ్య సాగర్, సాయి పాల్గొన్నారు.

'కార్మికుల హక్కుల సాధన టీబీజీకేఎస్‌తోనే సాధ్యం'



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్

మందమర్రిరూరల్: సింగరేణిలో కార్మికుల హక్కుల సాధన టీబీజీకేఎస్‌తోనే సాధ్యమని టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్ పేర్కొన్నారు. మందమర్రి ఏరియాలోని కేకే-5 గనిపై శనివారం టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపెల్లి సంపత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో గుర్తింపు కార్మిక సంఘంగా ఎన్నికల్లో గెలిచిన కార్మిక సంఘాలు, కార్మిక సమస్యలు విస్మరించాయని ఆరోపించారు. వారు పోగొట్టిన హక్కులను టీబీజీకేఎస్ గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్నట్లు గుర్తు చేశారు. సమావేశంలో రాజశేఖర్, సంపత్, సూర్యనారాయణ, రవీందర్, రాంచందర్, కొండల్‌రావు, తిరుపతి, రాజేశం తదితరులు ఉన్నారు.

■ బొగ్గుబాయి వార్తలు

15న ఏఐటీయూసీ మహాసభ

మందమర్రిరూరల్: ఈ నెల 15న మందమర్రిలోని సీఈఆర్ క్లబ్‌లో ఏఐటీయూసీ 9వ మహాసభ ఉంటుందని, కార్మికవర్గం విజయవంతం చేయాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ మహాసభకు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య హాజరవుతారని కార్మిక సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

కళాకారుల సమస్యలు పరిష్కరించాలి



మందమర్రిరూరల్: సింగరేణిలోని కళాకారుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సింగరేణి డైరెక్టర్ (పా) బలరాంను కొత్తగూడెంలోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. డైరెక్టర్‌ను కలిసిన వారిలో వేధిక సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి పులియాల సతీష్, అధ్యక్షుడు సాదనవేని ప్రభాకర్, కళాకారులు సానా జలపతి, సురేందర్, నర్సయ్య, పవన్‌కుమార్, డేవిడ్‌రాజ్, రాజేశ్వరరావు, మోహన్, మల్లికార్జున్, మహేష్ ఉన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి



మాట్లాడుతున్న నాయకులు

రామకృష్ణాపూర్: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి అక్బర్‌అలీ డిమాండ్ చేశారు. మందమర్రి ఏరియాలోని ఆర్‌కేపీ సివిల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సంస్థలో వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, వారికి సౌకర్యాల కల్పనలో, కనీస వేతనాల చెల్లింపులో యాజమాన్యం విఫలమవుతుందన్నారు. లాభాల వాటాలోనూ కాంట్రాక్ట్ కార్మికులకు అవకాశమివ్వాలన్నారు. ఈ సందర్భంగా సివిల్ కార్యాలయం యూనియన్ పిట్ కమిటీని ఎన్నుకున్నారు. పిట్ కార్యదర్శిగా ముకుందరెడ్డి, ఉపాధ్యక్షుడిగా హుస్సేన్, సహాయ కార్యదర్శిగా సదానందం, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా శ్రీనివాస్, వెంకటనరసయ్య, కోశాధికారిగా రాజేశంలను ఎన్నుకున్నారు.

దళితులపై దాడులను అరికట్టాలి



ఐక్యతను చాటుతున్న ప్రజా సంఘాల నాయకులు

పాతమంచిర్యాల: దళితులపై అగ్రకులాల వారు చేస్తున్న దాడులను అరికట్టాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవన్‌లో శనివారం ప్రజా సంఘాల నాయకుల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం కోటపల్లి మండలంలోని శంకరాపూర్‌లో అగ్రకుల అహంకారంతో రాంరెడ్డి దళితుడైన దుర్గం బాపుపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడుల సంఘటలనలో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబాలకు పోలీసులు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో పోలీసులు గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో నేతకానీ మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, కులవివక్ష వ్యతిరేఖపోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు దూర్కె మోహన్, విద్యార్థి జేఏసీ జిల్లా చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ అధ్యక్షులు లాల్‌కుమార్, మాలమహానాడు నాయకులు నర్సింగ్, దళిత బహుజన ఐక్యవేదిక జిల్లా కో ఆర్డినేటర్ పలిగిరి కనకరాజు, మాదిగ హక్కుల పోరాట కమిటీ నాయకులు శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు ప్రకాష్, జైపూర్ మాజీ ఎంపీపీ జాడి ఏసయ్య, రైతుకూలీ సంఘం నాయకులు రత్నం తిరుపతి పాల్గొన్నారు.

బోదకాలు మందుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలి

- డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు



మందుల పంపిణీని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

చెన్నూర్: జిల్లాలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో బోదకాలు నివారణ మందుల పంపిణీని సక్రమంగా నిర్వహించాలని డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు అన్నారు. చెన్నూర్ పట్టణంలోని కస్తూర్బా కళాశాలలో శనివారం బోదకాలు నివారణ మందుల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోదకాలు మాత్రలతో వ్యాధి నివారణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో అంగ్రాజుపల్లి వైద్యులు ముస్తాఫా, కృష్ణ, తేజ, హెచ్ఈవో జగదీశ్, యూనిట్ ఆఫీసర్ పుట్ట సత్తెయ్య, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బోదకాలు నివారణ మాత్రల పంపిణీ

వేమనపల్లి: మండల కేంద్రంలోని బెస్తవాడలో వైద్య సిబ్బంది గ్రామస్తులకు బోదకాల నివారణ మాత్రలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వైద్యుడు రాజేష్ మాట్లాడారు.

అమరులను స్మరించుకోవాలి



దండేపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న బీజేపీ నాయకులు

బెల్లంపల్లి: దేశం కోసం ఎంతో విలువైన ప్రాణాలను పోగొట్టుకున్న అమరులను స్మరించుకోవాల్సిన అవసరం ప్రతి పౌరుడిపైన ఉందని బీజేపీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు కోడి రమేష్ అన్నారు. బీజేపీ అధిష్టానం పిలుపుమేరకు శనివారం 'నా దేశం- నా మట్టి' కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంటా చౌరస్తాలో మట్టి ప్రమిదలతో దీపాలను వెలిగించి అమరులైన దేశ భక్తులకు నివాళులర్పించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగం ఎంతో గొప్పదన్నారు. ఆ అమరుల ఔన్నత్యాన్ని కాపాడటానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సబ్బని రాజనర్సు, పట్టణ ఉపాధ్యక్షుడు మేకల రాజశేఖర్, పట్టణ కార్యదర్శి కనకం శ్రీనివాస్, బీజేపీ, అనుబంధ సంఘాల నాయకులు సంతోష్‌అగర్వాల్, దార కల్యాణి, గోమాస కమల, ఉప్పులేటి స్రవంతి, దూడపాక బలరాం, షేక్ సల్మాన్ పాల్గొన్నారు.

దండేపల్లి: ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో దండేపల్లి మండల కేంద్రంలో 'నా మట్టి, నా దేశం' ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజయ్య, ఇన్‌చార్జి ప్రభాకర్, నియోజకవర్గ కన్వీనర్ మల్లికార్జున్, స్థానిక నాయకులు కార్తీక్, రవిగౌడ్, కిషన్, మల్లేష్, రవీందర్, వంశి, సతీష్, శ్రీనివాస్, కృపాకర్ పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' ఎంపిక కోసం విచారణ



లబ్ధిదారుల స్థితిగతులను విచారిస్తున్న అధికారులు

తాండూర్: ఇంటి నిర్మాణానికి ఆర్థికసాయం కోసం లబ్ధిదారులు చేసుకున్న గృహలక్ష్మి పథకం దరఖాస్తులను ప్రభుత్వ అధికారులు పరిశీలించడం ప్రారంభించారు. తాండూర్, కిష్టంపేట గ్రామాల్లోని దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి శనివారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు తపాస్‌కుమార్, చంద్రమౌళి, సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి విచారించారు. ఇళ్లను స్వయంగా పరిశీలించారు. ఆ తర్వాత వజ్రోత్సవాలను పురస్కరించుకుని అధికారులు డంప్‌యార్డులో 500మొక్కలు నాటించారు.

చెన్నూర్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుల ఎంపిక కోసం పట్టణంలోని 4వ వార్డులో విచారణ అధికారి శ్రావణ్‌కుమార్ దరఖాస్తుదారుల స్థితిగతులపై విచారణ చేపట్టారు. విచారణ పూర్తయిన తర్వాత, లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ రెవెల్లి మహేశ్, బీఆర్ఎస్ నాయకులు పాశం ఆశీశ్, వార్డు అధికారి మధు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం

బెల్లంపల్లి: మున్సిపాలిటీ కన్నాల బస్తీ పోచమ్మ దేవాలయంలో గ్రామదేవత విగ్రహ ప్రతిష్టాపనకు శనివారం కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు స్వామి రూ.10వేలు విరాళం అందజేశారు.

ఆర్థిక సాయం

దండేపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ప్రేంసాగర్‌రావు శనివారం పర్యటించారు. ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాల సభ్యులను కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరామర్శించి వారికి ఆర్థిక సాయం చేశారు.

రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలి

దండేపల్లి: గొల్ల, కుర్మలకు రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలని దండేపల్లి శ్రీ వెంకటేశ్వర గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అల్లంల కుమారస్వామి, గొట్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు తిరుపతి, సభ్యులు మహేష్, శ్రీధర్, మల్లేష్, సత్తన్న పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

పాతమంచిర్యాల: రాజ్యాధికార సాధన కోసం ఈ నెల 13న కోరుట్లలో నిర్వహించే పద్మశాలీ రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలీ స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్‌కాలనీలో శనివారం పద్మశాలీ రాజకీయ యుద్ధభేరి సభ పోస్టర్ ఆవిష్కరించారు.

గడపగడపకూ కాంగ్రెస్

బెల్లంపల్లి: మండలంలోని బుధాకలాన్‌లో శనివారం గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చొప్పదండి దుర్గా భవాని కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు.

'అక్రమ కేసులు పెట్టిస్తే భయపడేది లేదు'

జన్నారం: చేసిన తప్పును ఎత్తి చూపిన కాంగ్రెస్ పార్టీ నాయకుడిపై అక్రమంగా కేసులు పెడితే భయపడేది లేదని, ఎమ్మెల్యే బే షరతుగా నియోజకవర్గ ప్రజలకు క్షమాపణలు చెప్పి, ఏఐసీసీ రిసర్చ్ డిపార్టుమెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్‌నాయక్ పై పెట్టించిన కేసును వాపస్ తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం మోహన్‌రెడ్డి శనివారం డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్యం రాజన్న, కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నందునాయక్, మాజీ అధ్యక్షుడు ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి ఫసీఉల్లా, పట్టణ అధ్యక్షుడు రమేశ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇందయ్య, యూత్ నాయకులు ఇమ్రాన్, గంగన్న, నరేశ్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

జన్నారం: ఇటీవల బైక్ అదుపుతప్పి కిందపడి గాయపడ్డ బీఆర్ఎస్ నాయకుడు కాసెట్టి లక్ష్మణ్‌ను శనివారం ఆదిలాబాద్ జెడ్పీచైర్మన్ జనార్దన్ రాథోడ్ పరామర్శించారు. సీపీఐ మంచిర్యాల పట్టణ కార్యదర్శి ఖలిందర్ అలీఖాన్, లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి తదితరులున్నారు.